RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | ఆదివారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 159 | మే 18, 2025 | వెల : రూ.3-00



వేములపల్లి తహసిల్దార్‌గా హేమలత

4లో..



## సైబర్ నేరగాళ్లకు సామాన్యులే లక్ష్యం..!

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**

జిల్లాల్లో సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజురోజుకు మితిమీరి పోతున్నాయి. ఉద్యోగులు, యువకులు, అమాయక ప్రజలను టార్గెట్ చేసి బ్యాంకు ఖాతాలను కాళీ చేస్తున్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడే సంఘటనలు లేకపోలేదు. ఈ భారీ మోసాల నుండి బ్యాంకు ఖాతాలకు రక్షణ కరువైంది. ఖాతాదారులకు బ్యాంకు భద్రతా చర్యలు తీసుకున్నప్పటికీ ఈ మాయజాలాలు ఆగడం లేదు. ముందుగా సైబర్ నేరగాళ్లు ఓటిపి పంపించి బ్యాంకు ఖాతాల నుండి డబ్బులను ఖాళీ చేస్తున్నారు. దేశంలో సైబర్ నేరగాళ్లు ఢిల్లీ, ముంబై,రాజస్థాన్, రాష్ట్రాలలో ఎక్కువగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తుంది. కొంతమంది సైబర్ నేరగాళ్లు వాట్సఅప్ ట్విట్టర్, పేస్ బుక్ ల ద్వారా వీడియోలు మెసేజ్ లు పెట్టి 1000కి రూ.5వేలు రెట్టింపు వస్తుందని ఎరా చూపి ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ఇటీవల నల్గొండ జిల్లాలోని వేములపల్లి మండలం ఆమనగల్ గ్రామానికి చెందిన ఎలగపల్లి నరేష్ యువకుడుని సైబర్ నెరగాళ్లు టార్గెట్ చేశారు. ఆ యువకునికి ముందుగా ఫోన్ పే ద్వారా 1రూపాయి పంపించి ఖాతాలో ఉన్న రూ.9వేలు స్వాహ చేశారు. దీంతో ఆ యువకుడు ఏం చేయాలో పాలుపోలేక బ్యాంకు చుట్టూ ప్రదక్షణలు చేశారు. అయినప్పటికీ బ్యాంక్ యాజమాన్యం సైబర్ నేరగాళ్ల పని పట్టుగా తేల్చి చెప్పింది. దీంతో జిల్లాల్లో సైబర్ నేరగాళ్లను ఎలా పట్టుకోవాలో పోలీసులకు సవాల్ గా మారింది. సైబర్ నేరగాళ్ల బారిన పడినవారు 1930 కాల్ చేయాలని సూచిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు సైబర్ నేరగాళ్లు పై పటిష్ట నిఘా, మూడో కన్నేసి చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



## మహిళా శక్తి అండతోనే అభివృద్ధి

- ఉమెన్ పవర్‌ను కాంగ్రెస్ తక్కువ అంచనా వేయదు
- వీహబ్ ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

మహిళా శక్తి అండగా ఉంటే దేశం అభివృద్ధి పథం వైపు నడుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ మహిళా శక్తిని తక్కువ అంచనా వేయదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వీహబ్ ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్‌కు ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలు సంస్థలతో వీహబ్ చేసుకున్న ఎంవోయూలకు సంబంధించిన పత్రాలను ఆయా కంపెనీల ప్రతినిధులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి మహిళా శక్తి అంటే ఏంటో చూపించింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. భారత మహిళా శక్తి ఏంటో ఇందిరాగాంధీ చూపించారని, సోనియా గాంధీ సుదీర్ఘంగా పార్టీని నడిపి తన సమర్థతను నిరూపించుకున్నారని పేర్కొన్నారు.

### రాష్ట్రానికే తలమానికంగా 'ఇందిరా మహిళా శక్తి బజార్'

మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు రాష్ట్రంలో ఎక్కడి వెళ్లాలన్నా, సునాయాసంగా వెళ్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. వారివల్ల ఆర్టీసీ లాభాల్లోకి వెళ్లిందన్నారు. పాఠశాలలు, పిల్లలకు యూనిఫాంలు ఇలా ప్రతీది మహిళల చేత సమర్థవంతంగా నడుస్తోందని వివరించారు. హైటెక్ సిటీ పక్కనే మూడున్నర ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్ రాష్ట్రానికి తలమానికంగా మారిందని అన్నారు. పట్టణ ప్రాంత మహిళలు కూడా సెర్ప్‌లో చేరాలని సీఎం రేవంత్ సూచించారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడీ కార్డులు ఇస్తామన్నారు. మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడీ కార్డు ఉంటుందని స్పష్టం

మిగతా 4వ పేజీలో..





కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ,స్విమ్మింగ్ ఫూల్

## పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**


కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ పనులతో పాటు స్విమ్మింగ్ ఫూల్ పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో కొనసాగుతున్న పునరుద్ధరణ పనులతో పాటు ఇండోర్ స్టేడియం సమీపంలో నిర్మిత మౌతున్న స్విమ్మింగ్ ఫూల్ పనులను కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ శనివారం క్షేత్ర స్థాయి లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ హాల్ నిర్మిత పనులను పరిశీలించి కొనసాగుతున్న పనులు పురోగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని హాల్ లో ఏర్పాటు చేయనున్న టైల్స్ నమూనాల డిజైన్ లను పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు మేయర్,కమిషనర్లు తగు సూచనలు చేశారు. స్విమ్మింగ్ ఫూల్ వద్ద కొనసాగుతున్న పనులను పరిశీలించి ఆక్వా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడిన మేయర్ వేగవంతం గా పనులను పూర్తి చేసి వెంటనే స్విమ్మింగ్ ఫూల్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా పనులను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఈఈ లు రవికుమార్, మాధవి లత, డిఈ కార్తీక్ రెడ్డి, ఏఈ లు రాగి శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తని కాంగ్రెస్ గుర్తిస్తుంది :ఎమ్మెల్యే దొంతి

**వేద న్యూస్, నర్సంపేట :**

పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను శ్రమను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లు అని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పష్టం చేశారు.శనివారం నిర్వహించిన నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత సన్నాహక ఎన్నికల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పీసీసీ పరిశీలకులు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఏకతాటిపై ఉందని అన్నారు. పార్టీ పదవులు చేపట్టిన వారు కార్యకర్తలను సమన్వయం, నాయకులను సమన్వయం చేసుకొని మరింత మెరుగ్గా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ ఛైర్మెన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, గోపాల్ నాయక్, హరిబాబు, పీఏసీఎస్ ఛైర్మెన్లు దామోదర్ రెడ్డి, రమణా రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ క్రైమ్ ఏసీపీగా

## కిరణ్ కుమార్

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ విభాగం నూతంగా ఏసీపీగా నియమించబడిన వి. కిరణ్ కుమార్ శనివారం క్రైమ్స్ ఏసీపీగా గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసీబీ కిరణ్ కుమార్ ను అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీకి స్థలం కేటాయించాలి

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకు స్థలం కేటాయించాలని కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్.నల్గొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి స్థలం కేటాయించాలని కోరుతూ డిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ కేతా వత్ శంకర్ నాయక్ శనివారం కలెక్టర్ ఇలా త్రిపాఠిని వారి చాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొరకు కోర్టు ఎదురుగా ఉన్న మెలోడీ భవనం స్థలాన్ని కేటాయించాలని వారు కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో నల్గొండపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,నల్గొండ మాజీ మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,చలపతిరావులు ఉన్నారు.



హెల్త్ కేర్ హెూమియోపతీ ఇంటర్నేషనల్ హాస్పిటల్ ప్రారంభం

4లో..

# అక్రమ నీటి దందాకు తెర లేపారు..!

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి**

అసలే ఎండలు మండుతుంటే మరోవైపు భూగర్భ జలాలు ఎండిపోతున్న పరిస్థితి. దొరికిందే సందు అన్నట్లుగా కొందరు మీర్ కార్పొరేషన్ పరిధిలో కొందరు అదే అక్రమ నీటి దందాకు తెరలేపారు. అధికారుల సహకారంతో మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా దందా సాగుతోంది.వ్యవసాయం పేరిట బోర్లు వేసుకొని ఈ వ్యాపారం సాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మహేశ్వరం నియోజకవర్గ మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మీర్ పేట జిల్లెలగూడా ప్రాంతాలలో గల పలు ప్రదేశాలలో అక్రమ నీటి దందా యదేచ్ఛగా నడుస్తోంది. స్థానికంగా రాజకీయ పలుకుబడి కలిగిన కొందరు నేతలు వారి అనుచరులు అక్రమ నీటి వ్యాపారం కొనసాగిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయం పేరుతో బోర్లు వేసి వాటి నుంచి భూగర్భ జలాలను తోడేస్తూ వ్యాపారం చేస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్యాంకర్లు ఆటోల ద్వారా హొటళ్లు బార్లు రెస్టారెంట్లు హాస్టళ్లు ఇతరత్రా కమర్షియల్ అవసరాలకు అక్కడి నీటిని అక్రమంగా తరలిస్తున్నారు. జిల్లెల్లగూడ మీర్ పేట లలో ఐదు ఆరు ప్రదేశాలలో ఈ దందా బహిరంగంగా కొనసాగుతుంది. దానితో భూగర్భ జలాలు అడుగంటి సమీపంలోని నివాసగృహాలలో బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం అవుతుంది.

– ఫిర్యాదులు లీక్

మీర్ పేట జిల్లెల్లగూడ ప్రాంతాలలో విచ్చలవిడిగా జరుగుతున్న నీటి వ్యాపారాన్ని అరికట్టి నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవాలని ఇటీవల స్థానిక పలు కాలనీలకు చెందిన ప్రతినిధులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్,తో పాటు ఆర్డీవో, తాసిల్దార్, మునిసిపల్ కమిషనర్,తదితరులకు ఫిర్యాదు చేశారు. కాగా సదరు ఫిర్యాదుల విషయం వెంటనే నీటి వ్యాపారులకు లీక్ అవుతున్నట్లు తెలుస్తోంది. ఫిర్యాదుదారులకు వారి నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయని సమాచారం. దీనిపై బాలాపూర్ తాసిల్దార్ తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం.వారిపై తనతో దురుసుగా వ్యవహరించారని ఆరోపిస్తూ మీర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం కాగా తమతో తాసిల్దారే దురుసుగా వ్యవహరించారని ఫిర్యాదులు వస్తున్నాయి. రెవెన్యూ అధికారులే వ్యాపారులకు లీక్ చేస్తున్నారని ఆరోపిస్తూ వారిపై



చర్యలు తీసుకోవాలని శనివారం కలెక్టర్ కుమెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారని పలువురు తెలిపారు.

## పాకిస్థాన్‌కు ముందే సమాచారం ఇవ్వడం నేరం



**వేద న్యూస్, డెస్క్:**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రవాద స్థావరాలపై దాడికి ముందు పాకిస్థాన్‌కు సమాచారం అందించడం నేరమని ఆయన ఆరోపించారు. ఈ చర్యకు ఎవరు అధికారం ఇచ్చారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, భారత ప్రభుత్వం పాకిస్థాన్‌కు ఈ చర్య గురించి తెలియజేసిందని బహిరంగంగా అంగీకరించారని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల భారత వైమానిక దళం ఎన్ని విమానాలను నష్టపోయిందో అని ఆయన నిలదీశారు. "మన దాడి ప్రారంభంలోనే పాకిస్థాన్‌కు సమాచారం ఇవ్వడం ఒక నేరం. కేంద్ర ప్రభుత్వం అలా చేసిందని విదేశాంగ మంత్రి బహిరంగంగానే ఒప్పుకున్నారు. దీనికి ఎవరు అధికారం ఇచ్చారు? దీని ఫలితంగా మన వైమానిక దళం ఎన్ని విమానాలను కోల్పోయింది?" అని రాహుల్ గాంధీ తన పోస్టులో ప్రశ్నించారు. ఈ పోస్టుతో పాటు, జైశంకర్‌కు సంబంధించిన ఒక పాత వీడియోను కూడా రాహుల్ గాంధీ పంచుకున్నారు. ఆ వీడియోలో జైశంకర్, "ఆపరేషన్ ప్రారంభంలోనే మేం పాకిస్థాన్‌కు ఒక సందేశం పంపాం, 'మేము ఉగ్రవాద స్థావరాలపై దాడి చేస్తున్నాం, మీ సైన్యంపై కాదు' అని చెప్పాం. కాబట్టి ఈ ప్రక్రియలో జోక్యం చేసుకోకుండా దూరంగా ఉండే అవకాశం సైన్యానికి ఉంది. వాళ్లు ఆ మంచి సూచనను పట్టించుకోలేదు" అని చెప్పినట్లుగా ఉంది. అయితే, ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత్ పాకిస్థాన్‌కు సమాచారం ఇచ్చిందని జైశంకర్ చెప్పారన్న వాదనలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) తోసిపుచ్చింది. పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్'లో చేసిన ఒక పోస్టులో, మంత్రి అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, ఆయన మాటలను తప్పుగా ఉటంకిస్తున్నారని స్పష్టం చేసింది.



## భార్యను చంపి ముక్కలుగా నరికిన భర్త

**వేద న్యూస్, డెస్క్:**

ఒక వ్యక్తి తన భార్యను హత్య చేశాడు. మృతదేహాన్ని పలు ముక్కలుగా నరికాడు. పది కిలోమీటర్ల మేర వాటిని పడేశాడు. ఒకచోట చేతిని కాల్చి పాతిపెట్టాడు. మిస్సింగ్ కేసుపై దర్యాప్తు జరిపిన పోలీసులు చివరకు మహిళ భర్తను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని శ్రావస్తి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 31 ఏళ్ల సైపుద్దీన్, 25 ఏళ్ల భార్య సబీనాతో కలిసి లక్నోకు బయలుదేరాడు. మార్గమధ్యలో భార్యను హత్య చేశాడు. మృతదేహాన్ని పలు ముక్కలుగా నరికాడు. కొన్ని భాగాలను కాలువలోకి విసిరాడు. శ్రావస్తి ప్రాంతంలోని పది కిలోమీటర్ల మేర మరికొన్ని భాగాలను చెల్లాచెదురుగా పడేశాడు.

కాగా, మే14న సబీనా సోదరుడు సలాహుద్దీన్ ఆమెకు ఫోన్ చేశాడు. ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో అదే రోజున సోదరి ఇంటికి వెళ్లాడు. భార్యాభర్తలు లక్నో వెళ్లినట్లు తెలుసుకున్నాడు. అయితే సోదరి భర్త సైపుద్దీన్ నగరంలో తిరగడం చూసి షాక్ అయ్యాడు. సోదరి సబీనా జాడ లేకపోవడంతో అనుమానించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదనపు కట్నం కోసం భర్త, అత్తమామలు తన సోదరిని వేధిస్తున్నారని ఆరోపించాడు. మరోవైపు సైపుద్దీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే సబీనా మిస్సింగ్ గురించి పొంతన లేని సమాధానాలు చెప్పాడు. రెండు రోజుల పాటు పోలీసులు ప్రశ్నించిన తర్వాత చివరకు నేరాన్ని ఒప్పుకున్నాడు. భార్య సబీనాను చంపి మృతదేహాన్ని ముక్కలుగా నరికి పలు చోట్ల పడేసినట్లు తెలిపాడు. నరికిన చేతిని తగులబెట్టి సమీపంలోని గార్డెన్‌లో పాతిపెట్టినట్లు చెప్పాడు. దీంతో దానిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. నిందితుడు సైపుద్దీన్‌ను అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

**వేద న్యూస్, పార్వతిపురం/మన్యం జిల్లా :**



కురుపాం మండలం బియ్యలవలస పంచాయతీ, మూలిగూడ జంక్షన్ లో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి తాపంతో ప్రజలు దాహాన్ని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయడం వలన ఇటువైపుగా వచ్చే ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరి, సర్పంచ్, సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## తిరంగా ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**వేద న్యూస్, పార్వతిపురం/మన్యం జిల్లా :**




ఉగ్రవాదులను తుద ముట్టించిన భారతదేశ సైనికుల పోరాటం ఎనలేనిదని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా కురుపాం నియోజకవర్గ కేంద్రంలో శనివారం నాడు తిరంగా ర్యాలీని నిర్వహించారు. సాయిబాబా టెంపుల్ నుండి రావాడ జంక్షన్ వరకు సాగిన ఈ ర్యాలీలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగ్రవాదులు భారతదేశంపై కన్నెత్తి చూడకుండా రక్షణ దళాలు పోరాడాయని అన్నారు. భారతదేశంపై దాడులు జరిగితే ఎటువంటి బుద్ధి చెప్పాలో భారత్ సైనికులు ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పడం గర్వంగా ఉందన్నారు. మహిళల సింధూరం తుడిస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సింధూర్ చెప్పిందని, భారత్ పై దాడి చేస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని అన్నారు. ఉగ్రవాదంపై పోరులో రక్షణ దళాల పోరాటానికి సెల్యూట్ చేస్తున్నామన్నారు. ఈ తిరంగా ర్యాలీకి వచ్చిన ప్రతి ఒక్కరు చేతిలో జాతీయ జెండా పట్టుకుని వందేమాతరం, భారత్ మాతాకీ జై అనే నినాదాలతో హొరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, పార్లమెంట్, నియోజవర్గ స్థాయిలో వివిధ హొదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు, యువత, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విమానంలో దొంగతనం

వేద న్యూస్, డెస్క్ :

విమానం గాలిలో ఉండగా దొంగతనం జరిగింది. తమ డెబిట్, క్రెడిట్ కారులు చోరీ అయ్యాయని పలువురు ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. చైనా జాతీయుడు కూర్చొన్న సీటు కింద ఒక క్రెడిట్ కార్డును విమాన సిబ్బంది గుర్తించారు. చైనా వ్యక్తులు ప్రయాణికుల బ్యాగులను ఓపెన్ చేయడాన్ని ఒకరు రికార్డ్ చేశారు. మే 14న హాంకాంగ్ నుంచి ఢిల్లీకి ప్రయాణించిన ఎయిర్ ఇండియా విమానంలో ఈ సంఘటన జరిగింది. కాగా, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ల్యాండ్ కాగానే చైనా జాతీయుడైన 30 ఏళ్ల బెన్లై పాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ విమానంలో ప్రయాణించిన మరో ముగ్గురు చైనా జాతీయులను కూడా అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. వారి మొబైల్ ఫోన్లు, పర్సులు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఫోరెన్సిక్ పరీక్ష కోసం వాటిని పంపారు. మరోవైపు దూర ప్రయాణ విమానాల్లో చోరీలకు పాల్పడే గ్లోబల్ సిండికేట్ ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి విమాన చోరీలతో వారికి ప్రమేయం ఉన్నదా అన్నది ఆరా తీస్తున్నారు. అంతర్జాతీయ సమన్వయంతో దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## కేదార్‌నాథ్‌లో ఎయిర్ అంబులెన్స్ క్రాష్ ల్యాండింగ్



**వేద న్యూస్, డెస్క్:**

కేదార్‌నాథ్‌లో ఎయిర్ అంబులెన్స్ హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. హెలిప్యాడ్‌పై అత్యవసరంగా ల్యాండ్ అవుతున్న సమయంలో ఈ ఘటన సంభవించింది. అదృష్టవశాత్తూ, ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లోని సిబ్బంది సురక్షితంగా ఉన్నారు. సమాచారం ప్రకారం, ఈ ఎయిర్ అంబులెన్స్ ఎయిమ్స్ రిషికేష్ నుంచి కేదార్‌నాథ్‌కు ప్రయాణిస్తోంది. కేదార్‌నాథ్ హెలిప్యాడ్‌పై అత్యవసరంగా ల్యాండ్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, హెలికాప్టర్ తోక భాగం విరిగిపోయింది. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఐటీడీఏ ద్వారా గిరిజన ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలి

### – ఏజేఏసీ పార్వతిపురం మన్యం జిల్లా కమిటీ

**వేద న్యూస్, పార్వతీపురం/మన్యం జిల్లా :**



ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఎజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పార్వతీపురం మన్యం జిల్లాలోని ఐటీడీఏ ఎదుట ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ సమితి (ఏజేఏసీ) పార్వతిపురం మన్యం జిల్లా తరఫున శనివారం రిలే నిరాహార దీక్ష మూడవ రోజు కొనసాగించడం జరిగింది. ఈ నిరాహార దీక్షలో ఇటీవల డీఎస్సీ 2025 మెగా డీఎస్సీలో 881 గిరిజన ప్రాంత పోస్టులు కలిపిన నేపథ్యంలో ఆ పోస్టులును మినహాయింపు చేసి ఐటీడీఏ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసిల తోనే నియామకాలు చేపట్టాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి (టిఏసి) తక్షణమే ఏర్పాటు చేసి రద్దయిన జీవో నెంబర్ మూడు స్థానంలో కొత్త చట్టం తీసుకువచ్చి గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకు వచ్చే విధమైన చట్టం తీసుకువస్తామన్న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని రిలే నిరాహార దీక్ష నుంచి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ పోరాటం మరింత ఉధృతంగా చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ చైర్మన్ కొండగొర్రి ధర్మారావు, ఆరిక నీలకంఠం సెక్రెటరీ కె. జయన్న, వైస్ చైర్మన్ లు డి సీతారాం, రామకృష్ణ, చంద్రశేఖర్, మల్లయ్య, గిరిధర్, సాయిబాబు, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు టి.సత్యనారాయణ, వై.సూర్యనారాయణ, డీఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## వర్శిటీలనూ వదలని ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలనాపరమైన అంశాలపై దృష్టి పెట్టడం కన్నా తన మాట వినని వారిని ఎలా లొంగదీసుకోవాలనే దానిపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నట్టు కనిపిస్తోంది. ట్రేడ్ వార్ పేరుతో కెనడా, చైనా వంటి దేశాలను లొంగదీసుకోవడానికి ప్రయత్నించిన ట్రంప్ చివరికి తన మాట వినని విద్యాసంస్థలను కూడా వదలి పెట్టడంలేదు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన యూనివర్శిటీల్లో ఒకటైన హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ఆయన ప్రకటించిన యుద్ధమే దీనికి ఉదాహరణ. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగే నియామక పద్ధతుల ప్రవేశ విధానల్లో మార్పులు చేయాలని, ఫేస్‌మాస్క్‌లను నిషేధించాలని ట్రంప్ సర్కార్ గతంలో నిబంధనలు జారీ చేసింది. దీనిపై స్పందించిన హార్వర్డ్ వర్శిటీ ప్రెసిడెంట్ అలాన్ గార్బర్ ఆ డిమాండ్లను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఏ ప్రభుత్వమైనా విశ్వవిద్యాలయాల్లో ఏమి బోధించాలి, ఎవరిని చేర్చుకోవాలి, నియమించుకోవాలి లేదా ఏరంగాలను ఎంచుకోవాలో నిర్దేశించకూడదని స్పష్టం చేశారు. హార్వర్డ్ ధిక్కారాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రంప్ సర్కార్ విశ్వవిద్యాలయానికి అందించే 2.2 బిలియన్ డాలర్ల గ్రాంట్లను గత వారం స్తంభింపజేసింది. అంతేకాకుండా వర్శిటీకి సంబంధించిన 60 మిలియన్ డాలర్ల ఫెడరల్ కాంట్రాక్ట్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా వైద్య పరిశోధనల కోసం వర్శిటీకి ఇచ్చే ఫెడరల్ గ్రాంట్లు, కాంట్రాక్టులను మరో బిలియన్ డాలర్ల మేర తగ్గించాలని కూడా ట్రంప్ యంత్రాంగం యోచిస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీనితో హార్వర్డ్ వర్శిటీ అనూహ్యంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.నిధులను నిలిపివేయడం ద్వారా సంస్థ విద్యాపరమైన నిర్ణయాలపై నియంత్రణ సాధించడానికి ట్రంప్ సర్కార్ యత్నిస్తోందని మసాచుసెట్స్‌లోని ఫెడరల్ కోర్టులో దావా వేసింది. అంతేకాకుండా ఇతర విశ్వవిద్యాలయాలను కూడా లక్ష్యంగా చేసుకొంటోందని కేసులో ప్రస్తావించింది. వాస్తవానికి ట్రంప్ సర్కార్ దేశంలోని పలు విశ్వవిద్యాలయాలపైనా ఏదో ఒక కారణంపై చర్యలు తీసుకుంటూనే ఉంది. పౌర హక్కులను ఉల్లంఘించారన్న కారణంపై ఇప్పటికే కొలంబియా, పెన్సిల్వేనియా సహా కార్నెల్, నార్త్ వెస్టన్ విశ్వవిద్యాలయాలకు అందించే నిధులను నిలిపివేసింది.

నిబంధనలను అమలు చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామంటూ మరో 60 విశ్వవిద్యాలయాలకు గత నెల విద్యా శాఖ లేఖలు రాసింది కూడా. తాజాగా జాతి వివక్ష ఘటనలు జరుగుతున్నాయన్న కారణంపై హార్వర్డ్‌కు ఇచ్చే గ్రాంట్లులో మరో 450 మిలియన్ డాలర్లు కోత విధిస్తున్నట్లు కూడా ట్రంప్ సర్కార్ ప్రకటించింది. ఇంతకీ హార్వర్డ్ వర్శిటీపై ట్రంప్‌కు ఎందుకింత ఆగ్రహం? 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి నేపథ్యం ఇందుకు కారణమని చెప్పాలి. ఈ దాడి తర్వాత ఇజ్రాయెల్ పాలస్తీనాపై దాడులు తీవ్రం చేయడం గాజా ప్రాంతంలో వందలాది మంది పాలస్తీనియన్లు మృతి చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికాలోని పలు విశ్వవిద్యాలయాల్లో ఇజ్రాయెల్ వ్యతిరేక ఆందోళనలు చెలరేగాయి. హార్వర్డ విశ్వవిద్యాలయంలోని సంస్థ ప్రధాన పోషకుడు జాన్ హార్వర్డ్ విగ్రహంపై కొందరు పాలస్తీనా అనుకూల విద్యార్థులు పాలస్తీనా జెండా ఎగరేశారు. వాస్తవానికి ఆ విగ్రహంపై అమెరికా జెండా ఉంటుంది.లేదంటే విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు వారి దేశ జెండాలను ఉంచుతారు. ఇదంతా జో బైడెన్ హయాంలో జరిగినప్పటికీ అ తర్వాత అధికార పగ్గాలు చేపట్టిన ట్రంప్ మాత్రం ఈ ఘటనలను మర్చిపోలేదు. స్వతంత్ర వ్యవస్థలుగా వ్యవహరిస్తున్న యూనివర్శిటీలను కట్టడిచేయాలని తీర్మానించుకొన్నారు. అమెరికాలోని విశ్వ విద్యాలయాల్లో నియామకాలకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయాలంటూ ట్రంప్ సర్కార్ పట్టుబడుతోంది. అయితే ఇందులో యూనివర్శిటీలు మాత్రం ససేమిరా అంటున్నాయి. న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాయి. హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ట్రంప్ సర్కార్ ప్రకటించిన యుద్ధం ప్రపంచ ప్రఖ్యాత వర్శిటీల్లో ఒకటైన దానిలో చదువుతున్న వేలాది మంది విద్యార్థులు, వందలాది మంది అధ్యాపకులపై ప్రభావం చూపించనుంది.

1636 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయంలో సుమారు 6,800 మంది అండర్ గ్రాడ్యుయేట్లు, 14 వేల మంది పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు అంటే దాదాపు 20 వేల మంది ప్రపంచం నలుమూలల నుంచి వచ్చి విద్యనభ్యసిస్తుంటారు. ఇన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ విద్యా సంస్థకు ఘనమైన చరిత్ర ఉంది. వర్శిటీ పూర్వ విద్యార్థుల్లో 8 మంది అమెరికా అధ్యక్షులు, 30 మందికిపైగా విదేశీ దేశాధినేతలు, నోబెల్ లాంటి అంతర్జాతీయ అవార్డులు అందుకున్న పలువురు ఉన్నారు. అంతేకాకుండా వివిధ రంగాల్లో నిష్ణాతులైన అనేక మంది ఈ వర్శిటీలో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రసంగాలు చేశారు. ఈ విధంగా అన్ని దేశాలకు చెందినవారికి ఈ వర్శిటీతో అనుబంధం ఉంది. ఇన్ని వందల సంవత్సరాలు ఓ వెలుగు వెలిగిన విశ్వవిద్యాలయం ఇప్పటి ట్రంప్ సర్కార్ నిర్ణయంలో వివాదాల్లో చిక్కుకోవడం విచారకరం. ఇది విద్యా రంగానికి చెందిన నిపుణులందరికీ బాధాకరమే. విద్యా సంస్థలకు రాజకీయాల మురికి అంటడం ఎంతమాత్రం మంచిదికాదు. న్యాయస్థానాల జోక్యంతోనైనా ట్రంప్ కళ్లు తెరుస్తారేమో చూడాలి.

# భారతీయులకు అమెరికా ఎంబసీ వార్నింగ్

**వేద న్యూస్, న్యూఢిల్లీ**




: వీసా గడువు ముగిసినా అమెరికా లో ఉంటున్న భారతీయులను ఉద్దేశించి భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ జారీచేసింది. ఈ అంశంలో ఉల్లంఘనలకు పాల్పడితే ఎదుర్కోవాల్సిన తీవ్ర పరిణామాలను స్పష్టంగా వెల్లడించింది. వీసా రూల్స్‌ను ఉల్లంఘిస్తే బహిష్కరణ ముప్పు తప్పదని, అదేవిధంగా భవిష్యత్తులో అమెరికాకు ప్రయాణంపై శాశ్వత నిషేధం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టింది.

టూరిస్ట్, స్టూడెంట్స్, వర్క్ పర్మిట్స్ సహా వివిధ వీసాలపై అమెరికాలో నివసిస్తున్న భారతీయులను ఉద్దేశించి అమెరికా ఎంబసీ ఈ హెచ్చరిక చేసింది. అమెరికా ప్రయాణంపై నిషేధం పడితే భవిష్యత్తులో అక్కడ చదువు, వృత్తి, వ్యక్తిగత అవకాశాలపై గణనీయమైన ప్రభావం పడనుంది. నిర్దేశిత గడువు ముగిసినా అనుకోని పరిస్థితుల కారణంగా దేశాన్ని వీడటంలో ఇబ్బందులు ఏర్పడితే.. చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోకుండా ఉండేందుకు యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ను సంప్రదించాలని ఎంబసీ అధికారులు సూచించారు. ఇదిలావుంటే అమెరికాలో గడువుకు మించి ఉంటున్నవారు తక్షణమే దేశాన్ని విడిచి వెళ్లిపోవాలని అక్కడి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం గతంలోనే హెచ్చరికలు చేసింది. 'అమెరికాలో 30 రోజులకపైగా నిబంధనలకు మించి నివసిస్తున్నవారు కచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు. అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి' అని హెచ్చరించింది.

# ఆ చట్టాన్ని సవరించి పాకిస్థాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించాలి : కపిల్ సిబల్

**వేద న్యూస్, డెస్క్:**



చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ చట్టంలో సవరణలు చేసి పాకిస్థాన్‌ను ఉగ్రవాదదేశంగా ప్రకటించాలని రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. భారత్‌కు అతిపెద్ద సమస్య ఉగ్రవాదమే కాబట్టి దానిని పూర్తిగా పెకలించివేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు ఐక్యరాజ్యసమితిలో సవరణ తీసుకువచ్చి పాకిస్థాన్‌ను ఉగ్రవాద దేశంగా జాబితా చేస్తూ షెడ్యూల్‌ను జోడించాలని పేర్కొన్నారు. ఉగ్రవాద నిర్మూలన భారత్- పాకిస్థాన్‌కే కాకుండా ప్రపంచ దేశాల పురోగతికి ఉపయోగపడుతుందని సిబల్ అన్నారు. కశ్మీర్ ప్రజలు నిశ్చింతగా ఉండాలంటే భారత విదేశాంగ శాఖ ఈ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ప్రపంచ వేదికలపైకి వెళ్లినప్పుడు ఉగ్రవాద సమస్యపై చర్చించాలని, ఉగ్రసంస్థలకు ప్రపంచ దేశాల నుంచి నిధులు అందకుండా అడ్డుకోవాలని సూచించారు. పాక్ ఉగ్రకుట్రలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టడానికి భారత్ నుంచి అఖిలపక్ష ప్రతినిధుల బృందాలను ప్రపంచ దేశాలకు పంపాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సిబల్ స్వాగతించారు. ప్రతిపక్షాలతో సమావేశంలో వారు ఇచ్చిన సూచనలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంగీకరించారని అన్నారు. ఈ విధంగా దేశంలోని అన్ని పార్టీలు ఉగ్రవాద నిర్మూలనకు ఏకమైనప్పుడే సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన అనంతరం భారత్-పాక్ కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి. అయినప్పటికీ పాక్ ఉగ్రవాదులను ప్రోత్సహిస్తుండడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఉగ్రవాదం-వాణిజ్యం, ఉగ్రవాదం-చర్చలు ఒకేసారి సాధ్యం కావని ప్రధాని మోదీ ఇప్పటికే పాక్‌కు స్పష్టంచేశారు. అణుబాంబు బెదిరింపులను భారత్ సహించదని, ఉగ్రవాద స్థావరాలపై భారత్ కచ్చితమైన, నిర్ణయాత్మకమైన దాడి చేస్తుందని హెచ్చరించారు. భారత్ చేసిన దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందన్నారు. పాకిస్థాన్‌కు నిధులిస్తే వాటితో ఉగ్రవాదులను పోషిస్తుందని, కాబట్టి ఆ దేశానికి ఎలాంటి సాయం చేయొద్దని ఐఎంఎఫ్‌ను కోరారు.

# ఢిల్లీలో ఒక వైపుకు ఒరిగిపోయిన భవనం..



**వేద న్యూస్, డెస్క్:**

ఢిల్లీలోని షాదరాలో బిహారీ కాలనీలో ఓ భవనం ఒక వైపు ఒరిగిపోయింది. దీంతో ఆ భవనంపై ఎంసీడీ అధికారులు నోటీసు అతికించారు. ప్రమాదాన్ని నివారించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. వెంటనే భవనాన్ని ఖాళీ చేయాలని అక్కడి వారికి సూచించారు. సమీపంలోని ఇతర భవనాల్లో ఉంటున్న వారిని కూడా ఖాళీ చేయాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారి చెప్పిన వివరాల ప్రకారం.. స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ సహాయంతో భవనాన్ని ఖాళీ చేయించి, భవనానికి సపోర్ట్‌గా జాక్‌లు ఏర్పాటు చేశారు. భవనం అలా ఒరిగిపోడానికి గల కారణాలను అధికారులు విచారిస్తున్నారు. ఎవరూ ఆందోళ చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్థానికులకు ధైర్యం చెప్పారు. అయితే, ఈ భవనం అంత సురక్షితం కాదని, తర్వాత దానిని కూల్చివేస్తామని అధికారులు వెల్లడించారు.

# నీట్ ఫలితాలకు బ్రేక్... స్టే విధించిన మద్రాస్ హైకోర్టు

**వేద న్యూస్, డెస్క్:**

నీట్ పరీక్షా ఫలితాలకు బ్రేక్ పడింది. రిజల్ట్ ఎప్పుడా అని ఎదురు చూస్తున్న విద్యార్థులకు ఇది నిజంగానే షాకింగ్ న్యూస్ అని చెప్పాలి. ఎందుకంటే..నీట్ ఫలితాలను విడుదల చేయవద్దని అధికారులను ఆదేశించింది మద్రాస్ హైకోర్టు. ఈ మేరకు నీట్ పరీక్షా ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే విధించింది. మే 4న చెన్నైలోని అవడిలోని ఒక పరీక్ష కేంద్రంలో విద్యుత్ అంతరాయం కారణంగా 45 నిమిషాల పాటు పరీక్ష ఆగిపోయింది. దాంతో పరీక్ష పూర్తి చేయలేకపోయిన విద్యార్థులు పరీక్ష తిరిగి నిర్వహించాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై మే 17న కోర్టు విచారణ జరిపింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం, (జాతీయ పరీక్షా సంస్థ) స్పందించే వరకూ ఫలితాలను నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జూన్ 2వ తేదీకి వాయిదా వేసింది. ఇదిలా ఉంటే, ఇప్పటికే నీట్ ఫలితాలపై మధ్యప్రదేశ్ హైకోర్టు స్టే విధించింది.


# ప్రపంచంలోనే తొలి ఏఐ ఆసుపత్రి

**వేద న్యూస్, డెస్క్:**

వైద్య రంగంలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. మనుషులకు బదులుగా యంత్రాలే రోగ నిర్ధారణ చేసి, చికిత్స అందించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని సౌదీ అరేబియాలో జరుగుతున్న ఓ ప్రయోగం నిరూపిస్తోంది. ప్రపంచంలోనే తొలిసారిగా, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఏఐ) ఆధారంగా రోగులకు వైద్య సేవలు అందించే క్లినిక్ సౌదీ అరేబియాలో ప్రారంభమైంది. ఈ వినూత్న ప్రయత్నం వైద్య చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. సౌదీ అరేబియాలోని తూర్పు ప్రావిన్స్ అల్-అహ్సాలో గత నెలలో ఈ ఏఐ క్లినిక్ ప్రయోగాత్మకంగా ప్రారంభమైంది. చైనాకు చెందిన వైద్య సాంకేతిక సంస్థ సిన్యి ఏఐ, సౌదీ అరేబియాకు చెందిన అల్మూసా హెల్త్ గ్రూప్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. 'లీడర్స్' మ్యాగజైన్ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ క్లినిక్‌లో రోగులు తమ సమస్యలను ముందుగా ఏఐ డాక్టర్‌కు వివరిస్తారు. ఆ తర్వాత అవసరమైతే మానవ వైద్యులు రంగంలోకి దిగుతారు.

**- ఏఐ క్లినిక్ ఎలా పనిచేస్తుంది?**

ఈ క్లినిక్‌కు వచ్చిన రోగులు ముందుగా 'డాక్టర్ హువా' అనే ఏఐ డాక్టర్‌తో మాట్లాడతారు. ఇందుకోసం వారికి ఒక టాబ్లెట్ కంప్యూటర్ ఇస్తారు. రోగులు తమకున్న ఆరోగ్య సమస్యలు, లక్షణాలను టాబ్లెట్ ద్వారా ఏఐ డాక్టర్‌కు వివరిస్తారు. అచ్చం నిజమైన డాక్టర్ లాగే, ఈ ఏఐ డాక్టర్ కూడా రోగులను మరిన్ని ప్రశ్నలు అడుగుతుంది. మానవ సహాయకుల సాయంతో రోగి శరీర ఉష్ణోగ్రత, ఇతర డేటా, చిత్రాలను సేకరించి విశ్లేషిస్తుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియ పూర్తయిన తర్వాత, 'డాక్టర్ హువా' ఒక చికిత్సా ప్రణాళికను సిద్ధం చేస్తుంది. అయితే, ఈ ప్రణాళికను మానవ వైద్యుడు క్షుణ్ణంగా సమీక్షించి, ఆమోదముద్ర వేసిన తర్వాతే రోగికి చికిత్స ప్రారంభిస్తారు. ఒకవేళ ఏఐ గుర్తించలేని అత్యవసర పరిస్థితులు తలెత్తితే, మానవ వైద్యులు అందుబాటులో ఉండి సేవలందిస్తారు. అంటే, ఏఐ డాక్టర్లు ప్రాథమికంగా రోగ నిర్ధారణ, చికిత్సా సూచనలు చేసినప్పటికీ, తుది నిర్ణయం మానవ వైద్యులదే. వారిని 'భద్రతా పర్యవేక్షకులు'గా (సేఫ్టీ గేట్‌కీపర్స్) సిన్యి ఏఐ సంస్థ




అభివర్ణించింది. షాంఘై కేంద్రంగా పనిచేస్తున్న సిన్యి ఏఐ సంస్థ ఒక ప్రకటనలో, "ఏఐ క్లినిక్ అనేది ఒక వినూత్న వైద్య సేవల వ్యవస్థ. ఇక్కడ ఏఐ డాక్టర్లు రోగిని ప్రశ్నించడం దగ్గర నుంచి మందులు సూచించడం వరకు పూర్తి వైద్య కార్యకలాపాలను స్వతంత్రంగా నిర్వహిస్తారు. మానవ వైద్యులు రోగ నిర్ధారణ, చికిత్స ఫలితాలను సమీక్షించే భద్రతా పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారు" అని తెలిపింది.

వేద న్యూస్

ఆదివారం మే 18, 2025

## వేములపల్లి తహసిల్దార్‌గా హేమలత



**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

వేములపల్లి తహసిల్దారుగా హేమలత శనివారం బాధ్యతలు స్వీకరించింది. ఇక్కడ విధులు నిర్వహించిన తహసిల్దార్ పుష్పలత కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారులను ఆదుకోవాలి



**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

యాదగిరిగుట్టలోని లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజులలింగం గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తమ ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచి,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలకమైన పాత్ర పోషించిన ఉద్యమ కళాకారులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కళామండలి రాష్ట్ర అధ్యక్షులు రామలింగం,నకిరేకంటి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.




## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**వేద న్యూస్, కోదాడ :**

వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ వాస్తవ్యులు జల్లా నాగేశ్వరరావు హేమలత వివాహ వార్షికోత్సవం సందర్భంగా ముకుందాపురం గ్రామంలోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో మధ్యాహ్న అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు యస్. యస్ రావు మాట్లాడుతూ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు,సెక్రెటరీ పత్తి నరేందర్,కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్టిక్ ఇంచార్జ్ చల్లా లక్ష్మీ నరసయ్య,డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇమ్మడి సతీష్ బాబు,వృద్ధాశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, అనాథాశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగ తేదీ ఖరారు

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**




మిర్యాలగూడ నియోజకవర్గం దామచర్ల మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామంలో బొడ్రాయి పండుగ తేదిని నిర్ణయించడం జరిగింది. జూన్ 1 నుంచి 5వ తేదీ వరకు బొడ్రాయి పండుగను నిర్వహించాలని,6 తారీకు నుంచి 9 వరకు ముత్యాలమ్మ తల్లి జాతర జరిపించడానికి ముహూర్తము నిశ్చయించడం జరిగిందని గ్రామ పెద్దలు తెలియజేశారు. మునుపెన్నడూ లేని విధంగా అంగరంగ వైభవంగా బొడ్రాయి పండుగ నిర్వహిస్తామని, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ పెద్దలు ఆశాభావం వ్యక్తం చేశారు.




## ఓంకార్ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య) ఆద్వర్యంలో నిర్వహించిన హన్మకొండ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ 2025 మే 12 వ తేదీన మచ్చాపూర్ వద్ద యంసిపిఐ (యు) నిర్మాత, అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ స్తూపం పునర్ నిర్మాణ ప్రారంభ సభ విజయవంతంగా జరిగిందన్నారు. ఈ సభకు హాజరై ఉత్తేజకరమైన ఉపన్యాసాలు ఇచ్చిన కమ్యూనిస్టు నేతలకు, సామాజిక నేతలకు కవులకు, కళాకారులకు, సభ పెద్ద ఎత్తున కదిలి వచ్చిన ప్రజలకు, యంసిపిఐ(యు) శ్రేణులకు, ఈ కార్యక్రమం విజయవంతం కావడం కోసం ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించిన శ్రేయోభిలాషులు అందరికీ, ఈ కార్యక్రమంను తమ భుజస్కంధాలపై వేసుకొని విజయవంతం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వంనకు, వరంగల్ డివిజన్ నాయకత్వం నకు యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నదన్నారు. 2025 మే 12 న ప్రారంభం అయి 2026 మే 12 వరకు, సంవత్సరం పాటు అమరజీవి కామ్రేడ్ శతజయంతి వార్షికోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఓంకార్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వంను అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఈ సమావేశానికి యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, గోనె కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, హన్మకొండ జిల్లా కార్యదర్శి హెన్ రెడ్డి హంసా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు,కర్ర రాజిరెడ్డి గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, ఓదయ్య పాల్గొన్నారు.

### జల్ హీ అమృత్ కార్యక్రమ

# లక్ష్యాలను అమలు చేయండి

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**



జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం మేయర్ ఛాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జల్ హీ అమృత్, నీటి సరఫరా తీరుపై కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 లో భాగంగా చేపడుతున్న జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. స్టార్ రేటింగ్ ర్యాంకింగ్ ప్రకారం అమృత్ నగరాలకు కేటాయించిన ర్యాంకింగ్ లో జీడబ్ల్యూఎంసీ కి ప్రభుత్వం రూ.3 కోట్ల కేటాయించి, అందులో రూ.2.10 కోట్లు మంజూరు చేసిన నేపధ్యంలో నగరంలోని 5, 15 ఏంఎల్‌డి ఎస్టిపిలలో ఆన్లైన్ కంటినీయస్ మానిటరింగ్ సిస్టమ్ (ఓసిఈఎంఎస్) ఏర్పాటుకు, ఎస్‌టిపి భవనాల మీద సోలార్ ఎనర్జీని తయారు చేయడం కోసం ప్యానెల్స్‌ను ఏర్పాటు చేసి ప్రతి రోజు 70 కిలో వాట్స్ ఉత్పత్తి చేసే యూనిట్ కు, 15 ఏం ఎల్ డి ప్లాంటు యందు మురికి నీటిని శుద్ధీకరించి పరిశ్రమలకు పంపడానికి వీలుగా (రీ యూజ్) ఏర్పాటు చేయుటకు మొత్తంగా రూ.3 కోట్లకు ప్రతిపాదనలు పంపించాలని మేయర్ అధికారులకు సూచించారు.

నీటి సరఫరా తీరును సమీక్షించిన మేయర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి చివరి పాయింట్ వరకు నీటి సరఫరా జరిగేలా చూడాలని ఎప్పటికప్పుడు లీకేజీలను అరికట్టాలని నీరు అందని చివరి ఏరియాలకు నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్‌ల ద్వారా నీటి సరఫరా జరగాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈలు రవికుమార్, మాధవి లత, సంతోష్ బాబు, స్మార్ట్ సిటీ పిఎంసి ఆనంద్, ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సబితను విమర్శించే హక్కు భాస్కర్ రెడ్డికి లేదు..!

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**




మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మాజీ మంత్రి సవిత ఇంద్రారెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు దేపా భాస్కర్ రెడ్డికి లేదని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి అన్నారు. ఆయన భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి స్థాయిని మరిచి ఎమ్మెల్యే కవిత ఇంద్రారెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కోసం మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో అనేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసిందని గుర్తు చేశారు. దేపా భాస్కర్ రెడ్డి ఆమెపై బురద తల్లి ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులు ముందు ఎన్నికలు నిర్వహించాలి అన్నారు. మీరా ప్రోటోకాల్ గురించి మాట్లాడేది. ఒక్కసారి వార్తాపత్రికలు చదవండి వీడియోలు చూడండి ఆరోజు ప్రీమియర్ ఫంక్షన్ హాల్‌లో ప్రోటోకాల్ హోదాలో ఎవరెవరు ఉన్నారు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. మా శాసనసభ్యురాలు సవిత ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపిస్తాం కాంగ్రెస్ వచ్చిన తరువాత నియోజకవర్గానికి తీసుకువచ్చిన నిధులు అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఏకైక ప్రతిపక్ష ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అని ఆయన కితాబు ఇచ్చారు. సబితమ్మను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మీర్ పేట కార్పొరేటర్ అధ్యక్షులు కామేష్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ జంగారెడ్డి, దీప్లాల్ చౌహన్, సాజిత్ రామ్, నరసింహా గౌడ్, సుదర్శన్ రెడ్డి,నరేందర్ రెడ్డి, మాధవరెడ్డి, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళా శక్తి అండతోనే అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి**

చేశారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంగా తెలిపారు.

**మహిళా శక్తిని ప్రోత్సహించడమే టార్గెట్**

రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే మహిళలు కోటీశ్వరులు కావాలని అన్నారు. రూ.500 లకే సిలిండర్, పాఠశాలల నిర్వహణ మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు 1 కోటి 30 లక్షల యూనిఫామ్ డ్రెస్సుల బాధ్యత కూడా వారికే అప్పగించామన్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు మాత్రమే నిర్వహించే వ్యాపారాల్లో సైతం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఆడపడుచులకు పెట్రోల్ బంకులు పెట్టుకునే అవకాశం కల్పిస్తున్నామని వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి మహిళా సంఘాలను ప్రోత్సహించి రాష్ట్ర విద్యుత్ శాఖ ద్వారా ఒప్పందాలు చేస్తున్నామని తెలిపారు. ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ కంపెనీలున్న హైటెక్ సిటీ దగ్గరలో మూడున్నర ఎకరాల స్థలంలో మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించామని వెల్లడించారు. ఇలా ప్రతి చోటా, ప్రతి సందర్భంలోనూ మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని మహిళా శక్తిని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గతేడాది 20 వేల కోట్ల మేరకు బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తే ఒక్క రూపాయి కూడా ఎగవేయకుండా ఎంతో ఆర్థిక క్రమశిక్షణతో తిరిగి చెల్లించారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ రెడ్డి, వీహబ్ ప్రతినిధులు, వివిధ సంస్థలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



### హెల్త్ కేర్ హోమియోపతీ ఇంటర్నేషనల్

## హాస్పిటల్ ప్రారంభం

**వేద న్యూస్, సూర్యపేట ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా ప్రజలకు హోమియోపతీ వైద్య సేవలను అందుబాటులో తీసుకుని రావడం హర్షణీయమని ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్ అన్నారు. డాక్టర్ ప్రణీత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ కేర్ హోమియోపతీ ఇంటర్నేషనల్ హాస్పిటల్, ల్యాబ్ సెంటర్‌ను శనివారం నాడు జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ నందు డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమియోపతీ వైద్యం చాలా ప్రాచీనమైన వైద్యమని, పట్టణ ప్రాంతాలలో హోమియోపతీ వైద్యానికి విశేషమైన ఆదరణ వున్నదని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామమూర్తి, మండవ నిరంజన్, యామా ప్రభాకర్, పొడిశెట్టి శ్రీనివాస్, అల్లాడి సత్యనారాయణ, సందు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ, వర్షపు నీటి సమస్యలను పరిష్కరించండి

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ 17 వార్డులో గల డ్రైనేజీ వర్షపు నీటి సమస్యను పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. బాలాపూర్ లోని సాయి హోమ్స్ కాలనీ వార్డు నెంబర్ 17 లో వర్షపు నీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సాయి హోమ్స్ కాలనీలోని సగభాగం బాలాపూర్ డ్రైనేజీ వర్షపు నీటితో డ్రైనేజీ ప్రవహించి ఇళ్లలోని ఆహార ఇతర వస్తువులు తడిసి పాడవుతున్నాయని వాపోయారు. ప్రజలు ఇళ్లలో ఉండలేకపోతున్నారని కావున పై ప్రాంతం నుండి వచ్చే డ్రైనేజీ వర్షపు నీటిని పరిష్కారం కొరకు 22 ఇంచుల జాలి మ్యాన్ హోల్ ను వెంటనే ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ వినతి పత్రంలో సంతకాలు చేసిన వారిలో రాముడి శేఖర్ రెడ్డి, సుధాకర్, నారాయణ, కాలనీవాసులు ఉన్నారు.

# రూ.87కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

**వేద న్యూస్, హైదరాబాద్ :**

నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిపై సీఎంతో చర్చించారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన, కార్యాలయాల నిర్మాణం, అభివృద్ధి పనులకు సంబంధించి రూ.87 కోట్ల ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి అందజేశారు. స్మశాన వాటికల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణకు డంపింగ్ యార్డ్, మున్సిపల్ కార్యాలయం, మీటింగ్ హాల్, టౌన్ హాల్, గెస్ట్ హౌస్, సమీకృత మార్కెట్ నిర్మాణం, థీమ్ పార్కుల ఏర్పాటు, ప్రధాన కూడళ్ళ అభివృద్ధి, విద్యుద్దీకరణ పనులకు సంబందించిన రూ.87కోట్ల విలువైన ప్రతిపాదనలను అందజేశారు. అలాగే మున్సిపాలిటీలో త్రాగు నీటి అవసరాలకు సంబందించి వాటర్ ట్యాంక్ ల నిర్మాణం, అంతర్గత పైప్ లైన్ ఏర్పాటు వంటి పనులకు 20కోట్ల విలువైన ప్రతిపాదనలను అందజేసి అమృత్ 2.0 పథకం కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. పై విషయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు కడియం శ్రీహరి తెలిపారు. దింతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073